విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 06, ఏప్రిల్ 2023

## పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుట్లూరు: జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జయప్రదం చేయాలని శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ పిలుపునిచ్చారు. పుట్లూరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 6వ తేదీన గురువారం మధ్యాహ్నం 3 గంటలకు శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి ప్రవేశిస్తున్నారని, కావున నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై లోకేష్‌కి స్వాగతం పలకాలని కోరారు. టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రాష్ట్రంలో దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ ఈ నెల 7 న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో విలేకర్ల సమావేశంలో జాఫర్ మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం దళితులు మైనారిటీలకు మనుగడ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. దళితులు మైనారిటీలకు చెందిన సంక్షేమ నిధులను దారిమళ్లించి నిలువునా మోసం చేశారని విమర్శించారు. ఎస్సీల సంక్షేమం కోసం కేంద్రం నుండి వస్తున్న నిధులన్నింటిని దిగమింగి స్వాహా చేస్తున్నారని దుయ్యబట్టారు. దళితులు మైనారిటీల ఓట్లతో గద్దె నెక్కిన వైసీపీ ప్రభుత్వం వారి సంక్షేమ పథకాలకు మంగళం పాడేశారని తూర్పారబట్టారు. ఇలాంటి నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు దళిత, మైనారిటీ జనులందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు ఈ నెల 7 న శుక్రవారం ఎన్జీఓ హోమ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి దళితులు, మైనారిటీలు బహుజనులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, అధ్యక్షుడు మల్లికార్జున,ఇన్సాఫ్ జిల్లా కన్వీనర్ బంగారు భాష,గిరిజన సమాఖ్య అధ్యక్షుడు వైయల్ రామాంజినేయులు, ఇన్సాఫ్ నాయకులు వసంత బాబు,భాజా,శివకృష్ణ,నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కురుబలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు పార్లమెంటులో చర్చించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆంధ్రప్రదేశ్లో అన్ని రంగాల్లో కూడా వెనుకబడిన కురుబ మరియు కురుమ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు పార్లమెంటులో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని హిందూపురం ఎంపీ గోరంట్లమాధవ్ ని బుధవారం ఢిల్లీలో రాష్ట్ర కురుబ సంఘం యూత్ అధ్యక్షులు వనికెరి రమేష్ , ఉరవకొండ నియోజకవర్గం కురుబ సంఘం యువజన విభాగం నాయకులు వనికెరి మల్లికార్జున కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కురుబ కులస్తులు యొక్క వెనుకబాటుతనాన్ని పార్లమెంట్లో ప్రస్తావించాలని ఎంపీని కోరినట్లు తెలిపారు. గొర్రెలు మేకలు మేపుతూ వృత్తిగా జీవిస్తున్న కురువ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉందని , రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ తదితర అన్ని రంగాల్లో కూడా కురుబ కులస్తులు వెనుకబడి ఉన్నారని, ఎస్టీ జాబితాలో చేరిస్తే కురుబలు అన్ని రంగాల్లో కూడా ముందుంటారని ఎంపీ మాధవ్ కు వివరించినట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు పటాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయం వద్ద బుధవారము రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 56 మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు షాకీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రతినెల దివ్యాంగులకు నిత్య వసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎవరైనా దివ్యాం గులు ఉన్నాయెడల రోటరీ క్లబ్ సభ్యులకు సమాచారం తెలిపిన వారికి ప్రతి నెల పంపిణీ చేస్తామన్నారు. కార్యదర్శి కిషోర్ ,సంజన్న, రామ సుబ్బారెడ్డి, వీవీ సుబ్రహ్మణ్యం, రఫీ, కుల్లాయి స్వామి, శివ, సుబ్బరామయ్యలు పాల్గొన్నారు.

## సాహితీ శిఖరం సింగమనేని

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: రాయలసీమలో సాహిత్యానికి అర్థం చెప్పిన రచయిత సింగమనేని నారాయణ అని పలువురు వక్తలు కొనియాడారు. కళ్యాణదుర్గం లోని పెన్షనర్ భవనంలో బుధవారం స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సింగం నారాయణ సాహిత్యం - సామాజిక దృక్పథం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు నరసింహులు , వక్తలు అంకె శ్రీనివాస్, జి రామాంజనేయులు (100 టీఎంసీ) పాల్గొని నారాయణ సాహిత్యం గురించి అనంతపురం జిల్లాలో ఆయన చూపిన చొరవ ను గుర్తుచేస్తూ మాట్లాడారు. సింగమనేని నారాయణ ఉపాధ్యాయ వృత్తి మాత్రమే కాకుండా కవిగా ప్రవృత్తి తో చేసిన రచనలు ప్రజల మన్ననలను పొందాయన్నారు. వాటిలో "రైతు దార్శనికత" కనబరచడం, అందునా "అనంత జిల్లా ..ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగానూ..." జల సాధనకోసం" సింగమనేని చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. రాజకీయ పక్షాలతోపాటు ,ప్రజా సంఘాలు, కవులు, కళాకారులు, రచయితలను ఇందులో కార్యోన్ముఖులను చేయడంలో పాటు అందులో తాను భాగస్వామి కావడం జరిగిందన్నారు. ఉపాధ్యాయిని హన్నమ్మ గజల్స్, పాటలతో 'నాటి-నేటి రైతు బ్రతుకు - సాహిత్యంలో " మడిపిదెండూటా పాడిన పాటలు సభికులను అలరించాయి. సామాజిక హృదయ స్పందనతో మాత్రమే "రైతు ఆత్మ హత్యలు" నివారించబడాలని ఆవేదన స్వరాన్ని సభికులముందుంచారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్, శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీ యం తిప్పేస్వామి, సభ్యులు, నారా నరసింహులు, తిప్పే స్వామి , ఏ పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేశ్ , ప్రజానాట్య మండలి సీనియర్ నాయకులు మల్లికార్జున గౌడ్ , వైఎస్ ఆర్ టీఎఫ్ సీనియర్ నాయకులు పాల్గున ప్రసాద్,యస్టీఎ నాయకులు చల్లా కిషోర్, యూటీఎఫ్ నాయకులు గోవిందరాజులు , మరియు వార్త ప్రసాద్, ఓబుళ రాజు, సహకార శాఖ జేసీసీ నాయకులు కుమార్,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నుండి బాలా రామ మోహన్, విజయ కృష్ణ, వేమయ్య, మధుసూదన్,మంజునాథ్, అశ్వత్థప్ప,నాగరాజు, రాఘవేంద్ర గుప్తా, వీరా రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి



విశాలాంధ్ర-గుంతకల్లు : పెరుగుతున్న గృహ నిర్మాణ సామాగ్రి ధరలకు అనుగుణంగా జగనన్న గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించి లబ్ధిదారులను ఆదుకోవాలని, శిథిలావస్థకు చేరిన టిడ్కో గృహాలు లబ్ధిదారులకు తక్షణం అందజేయాలని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయం బీబీ లక్ష్మప్ప భవనం లో సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవేంద్ర అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం. వీరభద్రస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్ తన ఎన్నికల ప్రసంగంలో తాను అధికారంలోకి రాగానే పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేస్తానని మాట ఇచ్చి రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారన్నారు. ఆ స్థలాలు లబ్ధిదారులకు నిరుపయోగంగా ఉన్నాయని విమర్శించారు. ఊరికి దూరంగా శివారు ప్రాంతాలలో చెరువులు, గుంతలు ఉన్న స్థలాలను కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1 లక్ష 80 వేలు చెరువులు, గుంతలు పూడ్చి, పునాదులు ఏర్పాటు చేయడం వరకే సరిపోతుందన్నారు వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, ప్రజానాట్యమండలి పుల్లయ్య, ఎఐవైఎఫ్ నాయకులు వంశీ , ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్లిపోగుల ఆనంద్, డి హెచ్ పి ఎస్ నాయకులు మల్లయ్య, సిపిఐ నాయకులు నందు,ప్రసాదు, దౌలా ,నాగేంద్ర ,కొట్టాల నాగేంద్ర, ఐ ఎన్ ఎఫ్ ఆర్గనైజేషన్ కార్యదర్శి వినోద్, అఖిల్, గద్దం భాష,సాయి పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-గుంతకల్లు : బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా కూడలి వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ముందుగా సిపిఐ నాయకులు పూలమాలలు వేసి మహనీయుడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూ స్వతంత్ర్య సమరయోధుడు సంఘ సంస్కర్త రాజకీయవేత్త బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో ఎంతో చైతన్యం తెప్పించిన వ్యక్తిని అన్నారు. అతి చిన్న వయసులోనే మంత్రిగా బాధ్యతలు స్వీకరించి అనేక పదవులు పొంది చివరి వరకు భారత దేశం కోసం వెనుకబడిన జాతుల కోసం పనిచేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ , డి హెచ్ పిఎస్ నాయకులు మల్లయ్య, ప్రజానాట్యమండలి పుల్లయ్య, ఏఐవైఎఫ్ నాయకులు వంశీ, నందు, సిపిఐ నాయకులు గద్దం భాష ,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: భారత దేశ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 115వ జయంతి వేడుకలను బుధవారం ఉరవకొండ పట్టణంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకృష్ణ దేవరాయ సర్కిల్ వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ సిఐ.హరినాథ్,.ఎం. ఆర్. పి. ఎస్. అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొంకొల్లు రవి, ఉరవకొండ తాలూకా అధ్యక్షులు రాంపురం చిన్నప్ప హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ తాలూకా గౌరవాధ్యక్షులు ఎం. గంగాధర్, జిల్లా నాయకులు ఎం. ఓబన్న, తాలూకా నాయకులు వెంకటేశులు, నియోజకవర్గ అధ్యక్షులు ఎం. రామాంజనేయులు, ఉపాధ్యాయులు ఏ. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను ఉరవకొండలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో పలువురు వైస్సార్సీపీ నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ,దళిత సంఘాల నేతలు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప,పార్టీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు బసవరాజు, మాజీ ఎంపిపి ఏసీ ఎర్రిస్వామి, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ మీనుగ ఎర్రిస్వామి, ఓబన్న, వేమన్న, ఓబయ్య,ఈఓ గౌస్ ఉద్యోగ,ఉపాధ్యాయ,దళిత సంఘాల నేతలు, నాయకులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : భారత అమూల్యరత్నం బాబు జగ్జీవన్ రామ్ అని రెక్టార్ ఆచార్య విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రెక్టర్,రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ డైరెక్టర్లు, ఆచార్య ఇ. కేశవ రెడ్డి , ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి , ఆచార్య సి. శోభా బిందు , ఆచార్య సుబ్బారెడ్డి , ఆచార్య పద్మ సువర్ణ గారు, , ఆచార్య చంద్ర మోహన్ రెడ్డి , ఆచార్య సురేష్ బాబు , ఆచార్య కె.బి. చంద్ర శేఖర్, స్పోర్ట్స్ కౌన్సిల్ శ్రీ జోజిరెడ్డి , పి ఆర్ ఓ డాక్టర్ యం. రామశేఖర రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. భవాని , బోధన, బోధనేతర సిబ్బంది మరియు అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ముందు అనంతపురం డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం. పెద్ద పుల్లయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి 116 జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, సూర్యుడు, టైలర్ పుల్లయ్య, ఆటో ప్రసాద్, బాలు, అంజి, నాగరాజు, నారాయణస్వామి, మనోహర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : దేశాభి వృద్ధి లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పాత్ర అత్యంత కీలకమైనదని వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. భవాని పేర్కొన్నారు. జేఎన్టీయూ అనంతపురము ఇంజనీరింగ్ కళాశాలలో బాబు జయంతి వేడుకలను పురస్కరించుకొని చిత్ర పటానికి వైస్ ప్రిన్సిపాల్ , కళాశాల సిబ్బంది నివాళు అర్పించారు. ఆచార్య ఇ. కేశవ రెడ్డి , డాక్టర్ డి. విష్ణువర్ధన్ , డాక్టర్ దిలీప్ కుమార్, జోజి రెడ్డి, డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి పాల్గొన్నారు.

అనంతపురం వైద్యం: మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరేపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జాతీయ సమత దినం ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆచార్య డాక్టర్ శంకర్,సహాచార్యులు డాక్టర్ శైలజ,డాక్టర్ శారద,డాక్టర్ రవితేజ,డాక్టర్ భాస్కర్ బాబు,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీ నాయుడు,ఆఫీస్ సూపరింటెండెంట్ రవికుమార్,సహాయకులు మల్లికార్జున పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుక నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు దివాకర్ రెడ్డి, అశోక్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి , భారతావనికి విశేష సేవలందించిన మన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని వారు కొనియాడారు. ఉపాధ్యాయులు, లాలూ స్వామి, కళ్యాణి, జీవన్ బాబు, ఓబులేష్, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## బకాయి,ఈపీఎఫ్‌ను ఇంజనీరింగ్ కార్మికుల ఖాతాల్లో జమచేయాలి

### పారిశుద్ధ్య కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: నగర పాలకసంస్థలో నెలకొన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నగర మేయర్ వసీం సలీం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలకసంస్థలో పనిచేస్తున్న ఇంజనీరింగ్,పారిశుధ్య కార్మికుల సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. నగర పాలక సంస్థలో 309 మంది ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి 2011 వ సంవత్సరం నాటి ఈపిఎఫ్ సొమ్ము వారి ఖాతాల్లో జమచేయలేదని గుర్తు చేశారు.నగర పాలకసంస్థ నుండి 40 లక్షల పైచిలుకు డబ్బు ఈపిఎఫ్ కార్యాలయానికి జమ చేసారని అయితే కార్మికుల వివరాలు పంపించడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారన్నారు.వెంటనే కార్మికుల వివరాలు సంబంధిత కార్యాలయానికి పంపించి ఈపిఎఫ్ సొమ్మును కార్మికుల ఖాతాల్లో జమచేయాలని కోరారు.పారిశుధ్య కార్మికులు అనారోగ్యబారిన పడిన సమయంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కనీసం ఈఎస్ఐ కార్డులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.20 సంవత్సరాల పైబడి పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వకపోవడం భాదాకరమన్నారు.వెంటనే ఆప్కాస్ ద్వారా ఈఎస్ఐ కార్డులు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేణుగోపాల్,శివకృష్ణ ,తిరుమలయ్య,నగర నాయకులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను లక్షాధికారులను చేయడమే సీఎం లక్ష్యం

విశాలాంధ్ర-కనేకల్లు: మహిళలను లక్షాధికారులు చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం కనేకల్ మండల ఆర్ టి సి బస్టాండ్ ఆవరణంలో వైయస్సార్ ఆసరా మూడో విడత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరు అవ్వడం జరిగింది. ముందుగా ఆయన దివంగత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు మాల వేసి ఆ మహనీయునికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, మహిళల అభ్యున్నతికి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన, ఇవ్వని హామీలను సైతం అమలు చేసిన ఘనత ఒక్క జగన్ దక్కుతుందన్నారు. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత,అమ్మ ఒడి, సున్నా వడ్డీ ద్వారా, రైతు రుణమాఫీ, మహిళలకు ఆదుకున్నారని తెలిపారు. నాడు రుణాలు మాఫీ చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక రుణాలు మాఫీ చేయకపోగా ఎన్నికల సమయంలో పసుపు కుంకుమ పేరుతో మోసం చేసే ప్రయత్నం చేసాడన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పొయరాజు, ఎంపీపీ సంధ్య, జడ్పిటిసి పద్మావతి, మండల కన్వీనర్ చిక్కన్న, కనేకల్ టౌన్ కన్వీనర్, శేకవర్థి, రాజగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, శర్మాస్ వలి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ పీడీ శ్రీనివాసులు, తహసిల్దార్ రజాక్ వలి, వైకెపి అధికారులు, వైఎస్ఆర్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - శింగనమల: మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సిపిఐ మండల సమితి సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, సింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామిలు హాజరై ప్రసంగించారు. సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నడుం బిగించాలని, అందుకు కార్యకర్తలను సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం జగనన్న కాలనీలను ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ అవినీతికీ అనుకూలంగా నోచుకోలేదన్నారు. ప్రభుత్వం ఒక్క ఇంటికి చాలీచాలక ఒక లక్షా 80000మంజూరు చేస్తామని మాట ఇచ్చినప్పటికీ ఆ మొత్తం నగదు పేదలకు చెందలేదని విమర్శించారు. ఈ మొత్తం పునాదులకు కూడా సరిపోవని, పేదవాడు ఇంటి నిర్మాణం ఏ విధంగా చేపడతాడన్నారు. పెరిగిన వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇసుక, సిమెంట్, స్టీల్ ఉచితంగా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టు వలన రాయలసీమ ఎడారిగా మారే అవకాశాలు న్యాయన్నారు. దీనిపై ప్రభుత్వాలు గాని, పాలకులు గాని నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని చేసుకొని ప్రాజెక్టును నిలుపుదల చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు ఓబుల పతి, మధు యాదవ్, నేసే మధు, సిపిఐ మండల సమితి నాయకులు లక్ష్మీ రంగయ్య, నారప్ప, చంద్రశేఖర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సంగమేశ్వరుని ఉత్సవాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: కర్నాటక సరిహద్దులోని బొమ్మనహాల్ మండలంలోని సింగిపల్లి గ్రామ సమీపంలోని వేదవతి చిన్న పెద్ద హగరి నదుల కలయు కూడలిలో వెలసిన సంగమేశ్వర స్వామి ఉత్సవాలకు ముస్తాబైంది. పురాతన ఆలయాల్లో సంగమేశ్వర ఆలయం కూడా ఒకటి, చోళుల కాలంలో రెండు నదుల కలయు ఒడ్డున ఆలయమును నిర్మించడం వల్ల సంగమేశ్వర ఆలయం అని పేరు పెట్టారని చరిత్రకారులు చెబుతున్నారు. సంఘ మం అంటే కూడలి అని కూడలిలో ఈశ్వరుడు వెలిశారని చరిత్రకారులు చెబుతున్నారు. ఆలయ గోపురం ముందున్న బసవన్న విగ్రహం చోళు రాజుల పాలనకు అద్దం పడుతున్నది. ప్రతి ఏటా కూడా హంపెయ్య పౌర్ణమి రోజు నుంచి ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొని ఉంది. హంపెయ్య పౌర్ణమి రోజున కర్ణాటకలోని హంపి వీరు పాక్షి స్వామి తో పాటు ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల్లో 101 రథోత్సవ లు జరుగుతున్నాయి. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు ఉత్సవాలకు హాజరై మొక్కులను తీర్చుకుంటారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. సంగమేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా ఈనెల ఆరవ తేదీ గురువారం నుండి ఐదు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు.

## కమనీయం కల్యాణం

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం భ్రమరాంబ మల్లికార్జునస్వామి వారి కళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఈ కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై

తిలకించారు. స్వామివారి కల్యాణం సందర్భంగా తెల్లవారుజాము నుంచే మల్లేశ్వర స్వామివారి మూల విరాట్ ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అభిజిత్ లగ్నమందు వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. స్వామివారి వైపునుంచి నాగరాజు దంపతులు, అమ్మవారి తరుపున రంగస్వామి దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 06, ఏప్రిల్ 2023



# బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

## ఎస్ ఆర్ సి కాంట్రాక్టర్ల తీరుపై మండిపడిన గ్రామస్తులు

విశాలాంధ్ర-లేపాక్షి: ఎన్నో సంవత్సరాలుగా ఉన్న బస్సు షెల్టర్ ను తొలగించి. ప్రస్తుతం చేస్తున్న రోడ్డులో షెల్టర్ లేకుండానే రోడ్డు నిర్మాణం చేస్తున్నారని వెంటనే బస్సు షెల్టర్ ఏర్పాటు చేసి పనులు ముందుకు సాగించాలని గలిబి పల్లి గ్రామస్తులు రోడ్డులోనే నిరసన తెలిపారు. కోడికొండ చెక్పోస్ట్ నుండి సిరా వరకు నిర్మాణం చేస్తున్న జాతీయ రహదారిలో నీ గలి బి పల్లె రోడ్డు వద్ద బుధవారం జరుగుతున్న పనులను ఆ గ్రామస్తులు అడ్డగించారు. తమకు బస్సు షెల్టర్ ఏర్పాటు చేసి అనంతరం రోడ్డు పనులు చేయాలని వారు డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. గతంలోని ప్రయాణికుల విడిది భవనాన్ని తొలగించారని. ఇప్పుడు మాత్రం రోడ్డు పనులు చేస్తూ ఆ గ్రామానికి సంబంధం లేదనే విధంగా ఎస్ ఆర్ సి కాంట్రాక్టర్లు మాట్లాడుతున్న మాటలను పట్ల వాళ్లు తీవ్ర విమర్శలు చేశారు. ఈ కాంట్రాక్టర్లకు దేవాలయాలు చెరువులు సమాధులు మహావృక్షాలు కనపడవని ఇష్టారాజ్యంగా వ్యవహారం చేస్తే చూస్తూ ఊరుకోమని ఆ గ్రామస్తులు హెచ్చరించగా బస్సు సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఆ కాంట్రాక్టర్లకు సంబంధించిన సిబ్బంది తెలపడంతో పనులు ప్రారంభించేంతవరకు నిరసన విరమించబమని వారు పేర్కొన్నారు. ఈ నిరసనలో గ్రామ సర్పంచ్ ఆదినారాయణ, బోర్లా అంజన్ రెడ్డి, ట్రాక్టర్ అంజన్ రెడ్డి, వెంకటేశులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాదయాత్రను జయప్రదం చేయండి

## సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర - హిందూపురం: సత్యసాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం .వేమయ్య ఆధ్వర్యంలో బుధవారం హిందూపురం నియోజకవర్గం సిపిఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనేల అంబేద్కర్ జయంతి సందర్భంగా 14 నుండి భారతదేశవ్యాప్తంగా, (సిపిఐ) మరియు సిపిఎంను కలుపుకొని పాదయాత్రల కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీ వరకు, బిజెపి నిర్వహిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు, మోడీ నిర్వహిస్తున్నటువంటి కార్పొరేట్ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రచార ఆందోళన కార్యక్రమాలు, పాదయాత్రలు ఆయా నియోజకవర్గాల పరిధిలో నిర్వహిస్తామని తెలిపారు. మే నెల 13, 14 15,తేదిల్లో 3 రోజులపాటు లేపాక్షిలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మేడే సందర్భంగా మే ఒకటో తేదీన ప్రపంచవ్యాప్తంగా, మేడే కార్యక్రమం అన్ని పండుగలు, అన్ని ఉత్సవాలు కూడా,ఏ దేశంలో జరుగుతాయి. ఒక్క మేడే ఉత్సవం మాత్రమే ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి యావన్మంది కార్మికులు, లోకమంతా మరీ ఎర్రజెండా నాయకత్వం జెండా ఎగర వేసుకొంటున్నారు. తమ పని దినాల కోసం గతంలోనే అమెరికా రాజధాని చికాగో నగరంలో పోరాడి,ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నటువంటిరోజులు స్మరించుకుంటూ,మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, రాష్ట్రంలో దళితులు, మైనారిటీలు గిరిజనులు తదితర వర్గాల పైన జరుగుతున్నటువంటి దాడులను నిరసిస్తూ, ఈనెల 6,7,8 తేదీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించబో తున్నామన్నారు. భవిష్యత్తులో పోలవరానికి నీళ్లు, నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టేందుకు ఈపాదయాత్రల కార్యక్రమం లోనే ప్రచారాన్ని నిర్వహిస్తామన్నారు. పోలవరం నిర్వాసితులకు 20వేల నుంచి 30 వేల కోట్ల రూపాయలు రావాల్సింది, వాటిని రాబట్టేందుకు కూడా ప్రభుత్వం పైన పోరాటాలు చేస్తామని, అదేవిధంగా పక్కనే ఉన్నటువంటి కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో అప్పర్ భద్ర ప్రాజెక్టు ఎత్తును పెంచేటువంటి విధానాన్ని సిపిఐ వ్యతిరేకిస్తుందన్నారు. దీన్ని సిపిఐగా వ్యతిరేకిస్తూ, రాయలసీమలో ఉన్నటువంటి బిజెపి నాయకులు దీన్ని ఎందుకు వ్యతిరేకించడం లేదో ఒక్కసారి ప్రజల ఆలోచన చేయమని కోరుతున్నామన్నారు.హిందూపురం పట్టణంలో తాగునీటి సమస్య కార్మికుల ఎదుర్కొంటున్నటు వంటి సమస్యలు, వారికి రావాల్సినటువంటి ఏదైతే జగనన్న ఇళ్ల నిర్మాణం, వాటికి రావలసినటువంటి ఇసుక సిమెంట్ తో పాటు ఐదు లక్షల రూపాయల నిధులు ఇవ్వాలని, హిందూపురంలో అనేక సమస్యలు పెరిగిపోతున్నాయని, ఈ సమస్యలను పరిష్కారం కోసం సిపిఐ దశల వారి పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అదేవిధంగా మే 13,14,15 సత్యసాయి జిల్లాలో ఉన్నటువంటి సిపిఐ కార్యకర్తలకు, అనుబంధ ప్రజా సంఘాల కార్యకర్తలకు, నాయకులకు, రాజకీయ శిక్షణ శిబిరాలు నిర్వహించాలని, ఈశిక్షణ శిబిరాలు జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశేట్టిపల్లి వినోద్ కుమార్, తాలూకా సహాయ కార్యదర్శి శివప్ప, సీనియర్ నాయకులు బాబు, సిపిఐ హిందూపురం పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, జిల్లా సహాయ కార్యదర్శి గోవిందురెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, సిపిఐ లేపాక్షి మండల కార్యదర్శి గౌతమ్, చిలమత్తూరు సిపిఐ మండల కార్యదర్శి బాలచంద్ర, సహాయ కార్యదర్శి నాగిరెడ్డి, కృష్ణ, నారాయణరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని సాయి నగర్లో గల శ్రీనివాస డిగ్రీ కళాశాల యందు బుధవారం నాడు జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి లకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ ఉద్యోగ అవకాశాల్ని కల్పించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వి కే ఆర్ ఫార్మ కంపెనీ వారు కిరణ్, సుశీల్, బాబా ఫక్రుద్దీన్ ల ఆధ్వర్యంలో ఈ ఉద్యోగం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిభ కలిగిన 19 విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని, వీరికి చెన్నై,బెంగళూరు నగరాలలో సంవత్సరానికి రెండు లక్షల 50 వేలు వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగమేళా అవకాశాన్ని కల్పించిన చైర్మన్ పల్లె కిషోర్ కు ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తో పాటు విద్యార్థులు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యాపకులు,బోధనేతర బృందం పాల్గొన్నారు.

## రైతు భరోసాకు అధికారులను సంప్రదించండి

విశాలాంధ్ర - అగళి : అర్హత వుండి రైతు భరోసా రాని రైతులు రైతు భరోసా కేంద్రంలో అధికారులను సంప్రదించాలని వ్యవసాయాధికారి శేఖర్ నాయక్ తెలిపారు. కొత్తగా పట్టాదార్ పాస్ బుక్ చేసుకున్న రైతులు (1బి ఉన్నా చాలు) ఇప్పటి దాకా రైతు భరోసా రాని, వారు గతంలో దరఖాస్తు చేయకుండా మిస్ అయిన రైతులు సైతం కూడా ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులైన రైతులు ఆధార్ కార్డు నకలు, బ్యాంక్ పాస్ పుస్తకం,1బి తదితర నకళ్ళతో రైతుభరోసా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

## 9న ఉచిత కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కోట మున్సిపల్ పాఠశాలలో 9వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి జయ సింహా, క్యాంపు చైర్మన్ నాగభూషణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలిలో బుధవారం ఉదయం రోటరీ క్లబ్ అధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి జయ సింహా, క్యాంపు చైర్మన్ నాగభూషణ, సరేందర్ రెడ్డి, రత్న శేఖర్ రెడ్డి, శివయ్య ,రమేష్ బాబు, సుదర్శన్ గుప్త, సోలిగాల్లవెంకటేశులు, సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, గట్టు హరినాథ్, మురళి తదితరులు కరపత్రాలను విడుదల చేశారు. మరిన్ని వివరాలకు 9440926579 కు గాని, 9440929894 సెల్ నెంబర్లకు సంప్రదించవచ్చునని తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప జయంతి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల అయ్యప్ప స్వామి భజన మండలి దేవాలయంలో బుధవారం ఓనం గురుస్వామి అంబటి సతీష్, గురుస్వామి విజయ్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి జయంతి వేడుకలను వందలాదిమంది శిష్య బృందం నడుమ జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉదయం అంబటి సతీష్ అయ్యప్ప స్వామి చిత్రపటాలకు వివిధ పూలమాలలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం గురుస్వామి విజయ్ కుమార్ శిష్య బృందం వారి ఆధ్వర్యంలో అలంకరణతో పాటు భజన కార్యక్రమాలు భక్తాదులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గెలిపే ధ్యేయంగా గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి రాష్ట్ర పార్టీ సూచన మేరకు బూత్ కమిటీలు శక్తి కేంద్రాలను ధర్మవరం నియోజకవర్గ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్రాలు బూత్ కమిటీ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమల ప్రకాష్ నాయుడు, పసుపులేటి వెంకటేష్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సూర్యనారాయణ, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చాంద్బాషా, ముత్తులూరు రమేష్ నాయుడు, పోతులయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైయస్సార్ ఆసరా మూడో విడత

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రభుత్వం గ్రామ సంఘాలకు వైయస్సార్ ఆసరా



మూడో విడత కింద వారి ఖాతాలో జమ చేసిన సందర్భంగా గోరంట్ల పట్టణంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ తో పాటు ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వైయస్ ఆర్ ఆసరా పథకం కింద మూడో విడత సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జమ చేసిన సందర్భంగా 9,42,08,013 కోట్ల రూపాయల మెగా చెక్కునుపెనుకొండ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. సర్పంచ్ సరోజా నాగే నాయక్, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆశీర్వాదమ్మ, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్, జడ్పీ కోఆప్షన్ డాక్టర్ బాషా, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మమ్మ, సర్పంచ్ రమా రంగనాయక్,ఆది ప్రభావతి,నర్సిరెడ్డి, ముసలిరెడ్డి,వాసుదేవ నాయక్,బుల్లెట్ బాబు శ్రీరాములు,ప్రభాకర్‌రావు,అంజినేయులు,తహసీల్దార్ రంగనాయకులు,ఎంపీడీఓ రఘునాథ్‌గుప్తా,ఏపియం నారాయణ, పాల్గొన్నారు.

## 5నుంచి ప్రత్యక్ష పోరాటం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మరమగ్గాలకు మే ఒకటో తేదీ వరకు గడువు ఇవ్వడం జరుగుతుందని తదుపరి ఐదవ తేదీ నుండి ప్రత్యక్ష పోరాటానికి సంయుద్ధం అవుతామని చేనేత కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం ఏపీ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జింక చలపతి, చేనేత కార్మిక సంఘం పట్టణ,అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి,వెంకటనారాయణ పేర్కొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల దారేంటి?. మా ఉపాధి మాటేంటి? మా భవిష్యత్తు ఏమిటి? అన్న నినాదంతో దశలవారి ఉద్యమం లో భాగంగా ఇటీవల చేపట్టిన ఏప్రిల్ నెల 3వ 4వ తేదీలలో 36గంటల దీక్ష విజయవంతమైనట్లు వారు తెలిపారు. దీక్షకు సహకరించిన వారికి స్వచ్ఛందంగా, దీక్షలో పాల్గొన్న చేనేత కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. రెండవ దశ ఉద్యమం లొ భాగంగా ప్రక్షక్ష పోరాటానికి పిలిపు నిస్తున్నామని, అందులొ భాగంగా మరమగ్గాలలో ఇప్పటి వరకు అసంపూర్తి గా ఉన్న, కొదవ వార్పులను మే ఒకటొ తేదీ లొపు పూర్తి చేసుకోవాలని మరమగ్గాల యజమానులకు తెలియజేయడం జరుగుతోందన్నారు. తరువాత మే ఐదవ తేదీ నుండి ఎక్కడ వైలేషన్ చేసినా, సదరు మగ్గాల వార్పులను చేనేత కార్మికులు తెగ్గోస్తారని హెచ్చరించారు. అధికార్లు ఈ లోపు ఈ వైలెషన్ను అరికడితే, కార్మికులకు చాకులకు పని తప్పుతుందని అన్నారు.ఐతే ఈ లొపు అధికార్లపై వత్తిడి తీసుకు రావడానికి కలెక్టరేట్ ముట్టడి లేక ధర్మవరం బంద్ అంశాలను కూడా పరిసీలిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, శ్రీధర్,మల్లికార్జున, మంజునాథ్,నారాయణస్వామి, మోహన పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-పుట్టపర్తి : స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డా. బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని జిల్లా కలెక్టర్ పి. బసంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్లోని స్పందన హాల్లో డా. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. బసంత్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, డిఆర్ఓ కొండయ్య, తదితరులు డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శివ రంగ ప్రసాద్, ఆర్డీవో భాగ్యరేఖ, పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి,వైస్ చైర్మన్ తిప్పన్న, పూడ చైర్మన్ లక్ష్మినరసమ్మ, బేకరీ గంగాధర్, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు. పైపల్లి నరసింహులు జిల్లా ఎమ్మార్పీఎస్ జనరల్ సెక్రెటరీ, సాయి ఎస్టిడి నరసింహులు ఎమ్మార్పీఎస్ లీడర్లు, రామాంజనేయులు కొత్తచెరువు ఎస్సీ లీడర్ రాయుడు ఎస్సీ ఉద్యోగ లీడర్, కేశప్ప ఎస్సీ లీడర్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోరంట్ల: స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త, జనం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయాలను కొనసాగించాలని పెనుకొండ శాసనసభ్యులు మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే 116వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను స్మరిస్తూ ఆయన చేసిన సేవలు కొనియాడారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పై సమీక్ష సమావేశం....గోరంట్ల మండల సచివాలయ కన్వీనర్లు మరియు గృహసారథులతో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పై సమీక్ష సమావేశం ను మాజీ మంత్రి, జిల్లా వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ నిర్వహించారు. ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, సర్పంచ్ సరోజా నాగే నాయక్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, వైస్ ఎంపీపీనాగభూషణ్ రెడ్డి, సర్పంచులు అశ్వర్థరెడ్డి, నర్సిరెడ్డి, ఆంజనేయులు, ప్రభాకర్ రావు, వీరనారాయణరెడ్డి, నాగభూషణ్ రెడ్డి, శంకర్ రెడ్డి,విజయసింహారెడ్డి,సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు: జగజ్జీవన్ రావును దళితులు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సీ సెల్ నాయకుడు రామాంజనేయులు చెనరాయుడు తెలిపారు. ఎస్సీ కాలనీలోనే ఆర్డిటి పాఠశాలలో ఆయన 116వ జయంతి వేడుకలను విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని తనం నిర్మూలనకు సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సాంస్కర్ణ ఉద్యమాలలో ఆయనకు విశిష్టమైన స్థానాన్ని ఉన్నద న్నారు.దేశ ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలు మరువలేను అన్నారు.విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఓబులేసు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముదిగుబ్బ: డాక్టర్ బాబు జగజీవన్ రావు116వ జయంతిని ముదిగుబ్బ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు తుమ్మల మనోహర్, గడ్డం మోహన అంబేద్కర్ సేవా సంఘం ఎస్టి నాయకులు రంగనాయకులు, గోపాల్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మడకశిర: ఎమ్మార్పీఎస్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధానిగా సమ సమాజ స్థాపన కై కృషిచేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను మడకశిర ఎమ్మార్పీఎస్ తాలూకా కమిటీ ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చేసిన పూలహారాలతో ఫోటోకు సత్కరించి ఘనంగా నిర్వహించారు.ఇందులో పాల్గొన్న రాష్ట్ర సీనియర్ సీనియర్ నాయకుడు టి అంజినప్ప,పెనుకొండ డివిజన్ అధ్యక్షుడు నాగరాజు,మడకశిర తాలూకా అధ్యక్షుడు రామంజి, మడకశిర తాలూకా ఉపాధ్యక్షుడు ఎన్ అంజి, మడకశిర అధ్యక్షుడు టి.చందు, రామచంద్రప్ప,పూజారి గంగాధర్, చందకచెర్ల ఎం కృష్ణ ప్రసాద్,చెక్ పోస్ట్ శ్రీరామ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తనకల్లు: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడాలో బాబు జగజ్జీవన్ రావు 115 వ జన్మదిన వేడుకలను దళిత నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోపు పారేసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్పిఎస్ నాయకుడు రవికుమార్, చంద్రప్ప, డి ఎస్ ఎస్ నాయకుడు, చిన్నప్ప, ఓబులేసు, చంద్ర, శ్రీనివాసులు, కొండయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్:పట్టణంలోని ఐసీసీఐ బ్యాంకు ముందుగల ఆవరణములో బుధవారం వివిధ రాజకీయ పార్టీ నాయకులు వివిధ కులాల సంఘాల నాయకులు, విద్యావేత్తలు, బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ జిల్లా నాయకులు భూదెప్ప, రామాంజనేయులు, ఎంఎస్పి పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సాకే బి మధు మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు తుంపర్తి పరమేష్, జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జయ చంద్ర రెడ్డి, టిడిపి నాయకులు నాగూర్ హుస్సేన్, పురుషోత్తం రెడ్డి, మారుతి స్వామి, అనంతు తదితర టిడిపి నాయకులు, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్,పట్టణ కార్యదర్శి రామానుజులు, సత్సంగ ప్రముఖ వెంకటేశ్వర్లు అన్నం లోకనాథ్ గీతా గోపాల్ తదితరులు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## సమన్వయంతో కలిసి పనిచేయాలి

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు సమన్వయంతో కలిసి పని చెయ్యాలని పంచాయతీరాజ్ జోనల్ ఇంచార్జీ రమణారెడ్డి పిలుపునిచ్చారు. కదిరి ఏమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి ఆదేశాలుమేరకు బుధవారం మండల పరిధిలోని అల్లుగుండు, పి.కొత్త పల్లి, ఎం అగ్రహారం, తవళంమర్రి, ఉబిచెర్ల, కే.పూలకుంట లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులుతో సమావేశం నిర్వహించి జగనన్నె మాభవిష్యత్ మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలు గురించి చర్చించారు.ఆయన మాట్లాడుతూ ఆబివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిగడపకు తీసుకువెళ్ళి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత గృహ సారథులు పైన ఉందన్నారు. పథకాలు అమలు తీరులో సమన్వయం పాటించాలన్నారు. అనంత్రం జగనన్న కార్యక్రమ నిర్వహణ కిట్లని అందించారు.వైస్ ఎంపీపీ నారాయణస్వామి, జే. ఏ.సి కన్వీనర్ రాజప్ప, సర్పంచులు సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, యువ నాయకులు సానె హరినాథ్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధిలు, వాలింటెర్లు పాల్గొన్నారు.

## నేడే పౌర్ణమి గరుడ సేవ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో జరిగే విధంగా సాంప్రదాయ పద్ధతిలో ధర్మవరం పట్టణంలో కూడా కొన్ని నెలలుగా ప్రతినెల పౌర్ణమి రోజున శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ను గరుడసేవగా ఆసీనులు చేసి ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించి పూజలు నిర్వహించి, ఈనెల ఆరవ తేదీ గురువారం సాయంత్రం పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహిస్తామని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం ఉపాధ్యక్షులు కుందా చౌదయ్య ఆలయ ఈవో వెంకటేశులు బుధవారం ఒ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పౌర్ణమి గరుడసేవ అనే కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహిస్తూ భక్తాదులకు దర్శనమును గావించబడుతోందని తెలిపారు. గరుడ సేవ దాతలుగా నీలూరు రాధమ్మ , నీలూరు శ్రీనివాసులు అండ్ సన్స్- నవీన్ సిల్క్ హౌస్- ధర్మవరం వారు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ లు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తాదుల నడుమ స్వామివారికి విశేష అలంకరణ గావించి, ప్రత్యేక పూజలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

విశాలాంధ్ర-కదిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పత్రికుల సంఘం వారిని కులం పేరుతో దూషించారని అసత్య ఆరోపణలు మానుకోవాలని పత్రికుల రాష్ట్ర అధ్యక్షుడు ఏ. కృష్ణమూర్తి పేర్కొన్నారు బుధవారం స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తమ కులానికి చెందిన కొంతమంది దుర్మార్గులు సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీ కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తమ కులాన్ని కించపరచారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వ్యక్తిగత విమర్శలు ఉంటే చేసుకోవచ్చని కులం పేరుతో రాజకీయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.అలాగే వారిపై పత్రికుల సంఘం తరఫున చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్రికుల గౌరవ అధ్యక్షులు అరవింద్ బాబు, రాష్ట్ర కార్యదర్శి రెడ్డప్ప, రాష్ట్ర నాయకులు శ్రీరాములు, నల్లచెరువు టీడీపీ కన్వీనర్ రాజశేఖర్,గాండ్లపెంట టిడిపి కన్వీనర్ కొండయ్య, గొద్దు వెలుగుల మాజీ సర్పంచ్ ప్రసాద్, శ్రీనివాసులు, చంద్ర, అడ్వకేట్ రెడ్డప్ప, కౌలేపల్లి చంద్ర, భార్గవ,కుమ్మరవాండ్లపల్లి మాజీ సర్పంచ్ గంగులప్ప పాల్గొన్నారు.

## భార్యను హతమార్చి ఆపై భర్త ఆత్మహత్య

విశాలాంధ్ర-మడకశిర: భార్యపై అనుమానాలతో హత్యలు చేస్తున్న ఉదంతాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. అనుమానం పెనుభూతం అనే నా నుడిని నిజం చేశాడు వెంకటేశులు. వివరాల్లోకి వెళితే సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోని రామగిరి గ్రామంలో వ్యవసాయ కూలీ పనులు చేసుకునే రాధమ్మ, వెంకటేశుల జీవితంపై అనుమానం అనే విషభూతం కాటు వేసింది. ఎంతో సాఫీగా సాగిపోతున్న వారి దాంపత్య జీవితం బుధవారంతో ముగిసింది. దీనికి కారణం అనుమానం భార్య వేరొక వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తుందన్న అనుమానంతో గత ఎనిమిది నెలలుగా వీరు తరచూ గొడవ పడుతుండేవారు. ఈ గొడవలో భాగంగానే బుధవారం తెల్లవారుజామున రాధమ్మను తన భర్త అయిన వెంకటేశులు గడ్డి కలుపు తీయడానికి ఉపయోగించే కుర్జిగ కట్టితో తలపై బలంగా కొట్టి హతమార్చాడు. అయితే అందరికీ తెలిస్తే పరువు పోతుందనే అనుమానంతో, జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందనే భయంతో తను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. వీరికి 7 సంవత్సరాల వయసు గల కుమార్తె ఉండడంతో ఇరువురి బంధువులు కన్నీరు మున్నీరు గా విలిపించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సురేష్ బాబు,ఎస్ఐ నాగేంద్ర తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ విముక్తి కోసం సన్నద్ధం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్రంలో వైసీపీ విముక్తి ఆంధ్ర ప్రదేశ్ యే జనసేన పార్టీ దేయమని, పవన్ కళ్యాణ్ లక్ష్యమని, వైసీపీని గద్దె దింపుతామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారి స్వగృహంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బీజేపీ పెద్దలతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పలు దఫాలుగా మంతనాలు జరుపుతున్నారని తెలిపారు. ఎందుకంటే ఒక దుర్మార్గమైన వ్యక్తి ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా ఉంటే, రాష్ట్ర ప్రజలు ఎంత నష్టపోతారో తెలియజేసి, ఇక్కడ జరుగుతున్న అవినీతి, అక్రమాలను తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ విముక్తి కోసం సన్నద్ధం చేయాలన్న ముఖ్య ఉద్దేశంతోనే బిజెపి పెద్దలతో పవన్ కళ్యాణ్ సంప్రదించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎప్పుడూ కూడా విమర్శలు చేయడం, చాలెంజ్ లు చేయడం కాకుండా నేను అవినీతికి పాల్పడడం లేదని కాణిపాకం స్వామివారి మీద ప్రమాణం చేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.

## రాతిదూలం లాగుడు పోటీలు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: చెన్నే కొత్తపల్లి మండల కేంద్రంలో ఈ నెల 8న శనివారం ఉదయం ఎనిమిది గంటల నుండి ఏటిగడ్డ ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణంలో రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలలో మొదటి బహుమతి 30 వేల రూపాయలు, రెండో బహుమతిగా 20వేల రూపాయలు, మూడవ బహుమతిగా 15వేల రూపాయలు, నాలుగవ బహుమతిగా పదివేల రూపాయలను విజేతలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల రైతులు వారి యడ్లతో వచ్చి ఈ పోటీలలో పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. పోటీలను చూసేందుకు వచ్చే వారికి తాగునీటి వసతి భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పోస్టర్లను విడుదల

విశాలాంధ్ర-కదిరి: జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్లను శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి ఆయన నివాసంలో విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లేందుకు ప్రతి ప్రజా ప్రతినిధి, నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైస్సార్ సిపి పార్టీ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 7 నుండి 20 వ తేదీ లోపు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లులు కలిసి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికి సాదిక్, ఎన్. భాస్కర్ పిచ్చిలి శంకర, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## గృహసారథుల సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమం పైసమీక్ష సమావేశం నిర్వహించ డమైనది. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలను అందరినీ సమన్వయం చేసి ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరిని కలిసి గత ప్రభుత్వంలో జరిగిన లోపాలు ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలు అందిస్తున్న విధానం గురించి వివరిస్తూ భవిష్యత్తు తరాలకు జగన్మోహన్ రెడ్డి నాయకత్వం అవసరాన్ని గుర్తుచేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. మండలం మండల అధ్యక్షులు గీత రామ్మోహన్ రెడ్డి, అగ్రి చైర్మన్ కొండల రాయుడు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నరసింహప్ప,వైస్ ఎంపీపీ రామాంజనేయులు, శ్యాం నాయక్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.